# కాశీపట్నం చూడర బాబూ!

జీడిగుంట రామచంద్రమూర్తి

గంగా కావేరి ఎక్స్‌ప్రెస్ అలహాబాద్ స్టేషన్ నించి బయల్దేరింది. సుమారు ఇంకో మూడు గంటల ప్రయాణం!!

వారణాసి స్టేషన్ దగ్గరవుతున్న కొద్దీ చలపతికి ఆరాటం ఎక్కువవుతోంది.

సాధారణంగా ఎవరైనా కొత్త ప్రదేశానికీ – కొత్త మనుషుల మధ్యకీ వెళ్లేముందు చాలా మందికి అలాంటి ఆరాటం కలుగుతూనే వుంటుంది.

అయితే వారణాశి చలపతికి మరీ అంత కొత్త ప్రదేశంకాదు.. నాలుగేళ్ళ క్రితం, ఉద్యోగం చేరిన కొత్తలో మొట్టమొదటి సారిగా అతను అక్కడకు వెళ్లాడు.

తిరిగి వచ్చిం తర్వాత అతన్ని శేషాచలం అడిగాడు–

"వారణాశిలో ఏవేం చూశావ్ బ్రదర్?" –అని!

విశ్వేశ్వర దర్శనంతో బాటు, హిందూ విశ్వ విద్యాలయం అదే ఆవరణలో వున్న బిర్లామందిర్, కాలభైరవుడి ఆలయం, మానసమందిర్, ఇంకా– గంగానదికి అవతలి వైపున వెలసిన వ్యాసకాశీ మొదలయిన వాటి నన్నింటినీ చూశానన్నాడు చలపతి....

"అయితే 'దాల్మండీ' వెళ్ళలేదన్నమాట!" – బోలెడు ఆశ్చర్యం ప్రకటిస్తూ పెదవి విరిచాడు శేషాచలం.

"లేదు... ఆపేరు విన్నట్టు కూడా గుర్తులేదు.... ఏముందక్కడ?" –

వెంటనే బదులు చెప్పలేదు శేషాచలం... క్షణం ఆగి ఓ సిగరెట్టు తీసి వెలిగించుకుని – గుండెల నిండా పొగపీల్చి – వెచ్చని మనసులో దాగిన నులివెచ్చని కోరికల్ని గుర్తు చేసుకుంటున్న వాడిలా ఊహల్లోకి చూస్తూ చెప్పాడు–

"దాల్మండీ లో నిషా వుంది!"–

అర్థం కానట్టు అయోమయంగా చూశాడు చలపతి...

శేషాచలం ఇంకా చెప్తున్నాడు–

"నిషా కళ్ళల్లో నిజంగానే నిషా వుంటుంది బ్రదర్..... దబ్బు పండులా పచ్చని శరీరం... ఏ రంగూ అవసరం లేకుండానే ఎప్పుడూ ఎర్రగా కనిపించే లేత పెదవులు.... మగాడి నరాలు జివ్వు మనిపించే వయసు వంపులు....... ఓహ్... బ్యూటిఫుల్!.... ఒక్క రాత్రి నాతో గడపటానికి 'వంద' ఇమ్మంది!..... ఖరీదు వందయినా ఆ అనుభవానికీ, అనుభూతికీ విలువ కట్టలేం!"–

"అదన్న మాట దాల్మండీ ప్రత్యేకత!"– ఇపుడు బోధపడింది చలపతికి.

ఊహల్లోంచి బయట పడిన శేషాచలం అంతటితో ఆగలేదు. దాల్మండీ గురించి బజారు వారీగా వర్ణించి చెప్పాడు.. అక్కడి వీధుల్లో అటూ ఇటూ – అతి ప్రాచీన మైన్న భవంతుల బాల్కనీలలోంచి, గుక్క తిప్పుకోనీయకుండా అందమైన వారాంగనలు విసిరే వాలు చూపుల గురించీ, చిలిపి వెక్కిరింతల గురించీ చెప్పాడు.

అవన్నీ చూడని చలపతి అమాయకత్వాన్ని ఆక్షేపించాడు. అందుకే ఇపుడు రెండోసారి మళ్ళీ అతను వారణాశి బయల్దేరుతూంటే మరీ మరీ చెప్పాడు–

"ఈసారైనా దాల్మండీ వెళ్ళటం మర్చిపోకు!" – అని.... వీలైతే ఒకరాత్రి నిషాతో గడిపి రమ్మని మరీ చెప్పాడు. ఆమె ఎక్కడుంటుందో కాగితం మీద వివరంగా రాసిచ్చాడు శేషాచలం.....

చలపతీ, శేషాచలం ఒకే ఆఫీసులో పని చేస్తున్నారు. ఇద్దరూ పక్కపక్కనే కూర్చుంటారు.... శేషాచలానికి తాత ముత్తాత లిచ్చిన ఆస్తి చాలా వుంది: రికమెండేషన్‌తో వచ్చిన ఉద్యోగ ముంది.. దేవుడిచ్చిన వయసుంది... మూణ్ణాళ్ళ ముచ్చట లాంటి జీవితంలో మూడు యుగాలకు సరిపడ 'ముచ్చట్లు' అనుభవించాలనే ఆతృతవుంది.... జీవితంలో సుఖాలను అన్నింటినీ రకరకాల చాక్లేట్లలా చప్పరిస్తూంటాడు... అలాంటి వాడు దాల్మండి గురించి అలా చెప్పటంలో విడ్డూరం ఏముంటుంది?

కానీ –

ఒక్కొక్క మనిషికి ఒక్కొక్క రకమైన సంతృప్తి కావాలి.... ఆ సంతృప్తిలోనే అతనికి సుఖం సంతోషం, మనశ్శాంతీ – అన్నీ లభిస్తాయి.

కాశీ వెళ్ళి గంగలో స్నానం చేస్తే కొండంత సంతృప్తి కొందరికి.... అక్కడి విశ్వనాధుని సందర్శించు కోవటంలోనే తృప్తి లభిస్తుంది ఇంకొందరికి..... 'నిషాతో నిమిషం గడిపితే చాలు నిజమైన సంతృప్తి' – అంటారు శేషాచలం వంటి వాళ్ళు!...

చలపతికి మాత్రం కాశీలో గోపాలం గార్ని చూడాలనిపిస్తుంది. ఆయనతో అలాగే మాట్లాడుతూ వుండి పోవాలనిపిస్తుంది....

మొట్ట మొదటి సారి కాశీవెళ్ళినపుడు హరిశ్చంద్ర ఘాట్ దగ్గరున్న సత్రంలో ఓ గది అద్దెకు తీసుకున్నాడు చలపతి.... ఆ సత్రంలోనే ఉండే వారు గోపాలంగారు.

ఆ రోజు రాత్రి తొమ్మిది గంటల వేళ – వెన్నెల విరగ్గాస్తూంటే సత్రం అరుగు మీద తుంగచాప పరచుకుని పడుకున్న గోపాలం గారి దగ్గరకు చేరుకున్నాడు చలపతి ... తనను తాను పరిచయం చేసుకున్నాడు...

"కాశీరావటం ఇదే మొదటి సారాబాబూ?" – అడిగారు గోపాలంగారు.

"ఔనండీ! ఉద్యోగం వస్తే కాశీ వస్తానని మొక్కుకున్నాను!"

"నాలుగు రోజులుంటావా?"

"ముందు – ఉండాలని అనుకోలేదు. కానీ ఇప్పుడు ఉంటే బాగుండునని పిస్తోంది"– చెప్పాడు చలపతి.

ఆయన చిన్నగా నవ్వారు.

"అదే బాబూ కాశీ మహత్యం ఇక్కడ ఎంత కాలమున్నా తనివితీరదు... ప్రతి రోజూసూర్యోదయం కాకముందే గంగలో స్నానం చేసి – ఆ విశ్వేశ్వరుణ్ణి సేవించుకుంటే మనసుకెంతో ప్రశాంతత చేకూరుతుంది!"

"మీరిక్కడ చాలా కాలం నించి ఉంటున్నారట!" – కొన్ని నిమిషాల తర్వాత అన్నాడు చలపతి.....

"ఎవరు చెప్పారు?"

"సత్రం మేనేజరుగారు చెప్పారు!"

"ఔను బాబూ! నేనిక్కడ కొచ్చి పాతికేళ్ళు కావస్తోంది"–

"మరి మీకు ఎవరూ లేరా?"– వెంటనే మళ్ళీ అడిగాడు చలపతి.

గోపాలం గారు బదులు చెప్పలేదు.... కళ్ళు మూసుకుని– మనసుతో మాట్లాడు కుంటున్నట్టుగా లోలోపలే ఏదో గొణుక్కుంటున్న ఆయన వైపు, అలాగే చూస్తూండి పోయాడు చలపతి....

కాషాయరంగు ధోవతి కట్టుకున్నారు... వంకీలు తిరిగిన జుట్టు.... పొడవైన గడ్డం.... మెడలో పెద్ద పెద్ద రుద్రాక్షలు.... ! అచ్చం సాధువులా కనిపించారు.....

"ఒకప్పుడు నాకు రజియా వుండేది!"– కొన్ని క్షణాల తర్వాత, నెమ్మదిగా కళ్ళు తెరచి చెప్పారు...

"రజియా .... అంటే.... ?"

"నా భార్య!.... చాలా అందంగా వుండేది..... నిజం

చెప్పాలంటే ఈ వెన్నెలకంటే బాగుండేది!"– ఆయన కనుకొనల్లో తడి వెన్నెల వెలుగులో తళుక్కున మెరిసింది

చలపతి ఆయనవైపే ఆసక్తిగా చూస్తున్నాడు . ఆయన మాత్రం గతంలోకి చూస్తూ చెప్తున్నాడు

'మేం ఇద్దరూ ఒకే వీధిలో ఉండేవాళ్ళం ఒకే కాలేజీలో చదువుకునే వాళ్ళం ట్యూషన్ కూడా ఒకే లెక్చరర్ దగ్గర చెప్పించుకునే వాళ్ళం . మా మధ్య స్నేహం ఏర్పడింది ఆరు నెలల స్నేహం అభిమానాన్ని పెంచుకుంది ఏడాది తిరిగేసరికి అది ప్రేమగా మారింది .. అయితే మా పెద్ద వాళ్ళు మా ప్రేమకి పెళ్ళికీ అడ్డం పడ్డారు. మతాలు వేరన్నారు.... మాట్లాడితే మర్యాద దక్కదని మండిపడ్డారు .. అంతలో మా పరీక్షలయి పోయాయి . ఇద్దరం ఇంట్లోంచి పారిపోయి విశాఖపట్నం చేరుకున్నాం ... సింహాచలం గుళ్ళో పెళ్ళి చేసుకున్నాం. . ఓడల రేవులో చిన్న ఉద్యోగం కూడా సంపాదించుకున్నాను. . మా ఇద్దరి మధ్యా రోజులు నెలలూ మాకు తెలియకుండానే క్షణాల్లా దొర్లి పోయాయి' . అంతలో నా భార్య గర్భవతయింది..

" . పెద్ద వాళ్ళ పంతాలు, పట్టింపులు మధ్య నలిగిపోతూ– ఈ ప్రపంచంలో మా కిద్దరికీ మరెవ్వరూ లేరని మేం నిరాశపడుతున్న సమయంలో – మా మధ్యకి, మా కోసం, మారక్తం పంచుకు పుట్టే మరో ప్రాణి వస్తోందంటే ఒక వైపు ఆనందం . మరో వైపు గాభరా అదొక విచిత్ర మైన అనుభూతి. .

" ... ఆక్షణం రానే వచ్చింది. రజియాని ఆస్పత్రిలో అడ్మిట్ చేశాను ..

"అమ్మాయి కావాలా? అబ్బాయి కావాలా" అని అడిగింది రజియా బెడ్ మీద ఒక వైపు నొప్పులు పడుతూనే . .

నేను చిన్నగా నవ్వాను . కాదు! పక్కనే డాక్టరూ, నర్సులూ వున్నారని– బదులు చెప్పటానికి సిగ్గు పడ్డాను . కానీ మనసులో నే అనుకున్నాను–

నారజియా క్షేమంగా తిరిగి వస్తే నాకంతే చాలు!"– అని.

"అదే నేను చేసిన పొరపాటయింది బాబూ! మనం ఏం కోరుకుంటామో, ఏం కావాలని ఆశిస్తామో – దానికి విరుద్ధంగా చేస్తాడు ఆభగవంతుడు....."–.


చెప్పటం ఆపి చలపతివైపు చూశారు గోపాలం గారు.

"ఇంతకీ మీభార్య ..... " మనసు కీడును శంకిస్తూండగా అడిగాడు చలపతి.

"ఆస్పత్రినుంచి తిరిగి రాలేదు బాబూ!.... కాన్పు కష్టమైంది.... అతి కష్టం మీద బిడ్డను బయటకు లాగిన డాక్టరు– ఎంత ప్రయత్నించినా నా రజియాను బ్రతికించ లేక 'పోయారు!"– ఆయన కళ్ళల్లోంచి రెండు కన్నీటి చుక్కలు చెంపల మీదగా జారి ఆ గుబురు గడ్డంలో ఇంకి పోయాయి.

సరిగ్గా అదే సమయంలో – మరో చాపచుట్టా, తలగడా పట్టుకుని అక్కడకు వచ్చాడు ఓ వ్యక్తి.

"ఏమిటి నాయనా? మా గోపాలం నీకు తన



ఇంటర్ విద్యార్థులారా!
1957 లో స్థాపించిన
రవి కళాశాల
[బ్రాడీపేట, గుంటూరు]
ఎన్నో వేలమంది
ఇంజనీర్లను, డాక్టర్లను
తయారుచేసి
ఆంధ్రుల అభిమానం
చూరగొన్న సంస్థ.
ఇపుడు ఇంటర్,
Bi.P. M.P. గ్రూపులతో
చదివే వారి కోసం
రవి
హాస్టల్
ట్యూషన్
ట్యూషన్స్, గైడ్సు
అవసరం లేకుండా
ఇంటర్ పరీక్షలలోనే గాక
ఎంట్రన్సుపరీక్షలలోకూడా
నెగ్గటానికి ఎంతో
ఉపయోగపడుతుంది.
వివరాలకు రు. 5/-లు
పంపండి.
సి. ఏ. ఎస్. ధన్,
డైరక్టర్.

## కాశీపట్నం చూడకు బాబూ!

కథంతా చెప్పన్నాడా?" చాప వాల్చుకుంటూ అడిగాడు అయన.

నేను జవాబు చెప్పే లోగానే – ఆయన మళ్ళీ అందుకున్నాడు–

"చెప్తాడు.... నాకు తెలుసు.... ఈ సత్రంలో దిగే యాత్రీకులందరికీ చెప్తూనే వుంటాడు. ఆఖరికి ఎవరూ దొరక్క పోతే నేనున్నానుగా– నాకు చెప్పేస్తాడు!"

"మీరూ ఇదే సత్రంలో వుంటున్నారా?" అడిగాడు చలపతి ఇంకేం అడగాలో తోచక.

"అవును బాబూ! నా పేరు రాఘవరావు... ఇక్కడ కొచ్చి ఆరేళ్ళయింది.... అప్పట్నుంచీ ఈ గోపాలం తోనే వుంటున్నాను.... మా యిద్దరికీ బంధుత్వం లేకపోయినా నేను అతన్ని 'అబ్బాయ్' అని పిలుస్తాను... అతను కూడా నన్ను 'అబ్బాయ్' అని పిలుస్తాడు"– చెప్పాడాయన.

ఆయనకు మహావుంటే యాభై ఏళ్ళుంటాయి. ఎత్తుగా దృఢంగా వున్నాడు. మెడలో సన్నటి బంగారు గొలుసు.... చేతివేళ్ళకు రెండు బంగారు వుంగరాలు కనిపిస్తున్నాయి.

"మేం ఇద్దరం ఓ ఒప్పందం చేసుకున్నాం బాబూ!"– అన్నారు గోపాలం గారు అంతలోనే.

అదేమిటో నేను అడగలేదు. ఆయనే చెప్పారు

"మా ఇద్దరిలో ఎవరు ముందు చనిపోతే – వారిని రెండో వారు దహనం చెయ్యాలి!"

ఆ ఒప్పందం చాలా విచిత్రంగా తోచింది చలపతికి ....

"అంటే .... మీకూ కావలసిన వాళ్ళెవరూ లేరా?"– రాఘవరావుని అడిగాడు.

"కావలసిన వాళ్ళెం ఖర్మ?.... కన్న కొడుకే వున్నాడు!"

ఆశ్చర్యపోయాడు చలపతి. ఎవరైనా తమ చివరి రోజుల్ని కన్న కొడుకునీడలో గడపాలనీ– ఆ కొడుకు చేతుల మీదుగానే తలకొరివి పెట్టించుకోవాలనీ కోరుకుంటారు. మరి రాఘవరావు ఆ బంధాన్ని ఎందుకు తెంచుకున్నాడో?....

ఎక్కడ వున్నాడు మీ అబ్బాయి?"

"హైదరాబాదులో వుంటున్నాడు. నేనూ అక్కడే బట్టల వ్యాపారం చేసేవాణ్ణి! సుల్తాన్ బజార్లో పెద్దమేడ కూడా వుంది మాకు!... నాకు వాడు ఒక్కడే కొడుకు.. వాడికి అయిదేళ్ల వయసులోనే వాళ్లమ్మ చనిపోయింది... 'తల్లిలేని పిల్లాడుకదా' అని ఎంతో గారంచేసి పెంచాను... చదువు సంధ్యలు అట్టే అంటలేదు... పెళ్ళిచేసేసి, వ్యాపారం చూసుకోమన్నాను.. అక్కడితో నా కథ మారిపోయింది. కోడలుపిల్ల మా అబ్బాయిని తన కొంగుకి ముడివేసుకుంది... క్రమేపీ పనిమనిషిని చూసినట్టుగా చూడటం ప్రారంభించింది... తట్టుకోలేకపోయాను... వాళ్లమధ్య ఇమడలేక – శేష జీవితాన్ని ప్రశాంతంగా గడపాలనే కోరికతో ఇక్కడకు వచ్చేశాను!... ఆస్థి యావత్తు మా వాడికి రాసేసి – ఓ లక్ష రూపాయలు మాత్రం నా పేర బ్యాంకులో వేసుకున్నాను... దానిమీద నెలనెలా వచ్చే వడ్డీతో – హాయిగా కాలక్షేపం చేస్తున్నాను. అదృష్టం కొద్దీ ఇక్కడకు రాగానే ఈ గోపాలంగారి పరిచయం లభించింది!" – తనకథంతా వివరించి చెప్పాడు రాఘవరావు

ఆ తర్వాత చలపతి గురించిన వివరాలు కూడా అడిగి తెలుసుకున్నాడు ..

వారం రోజులు ఇట్టేగడిచి పోయాయి... ప్రతిరోజూ చలపతిని తనవెంట తీసుకువెళ్ళి – చూడవలసిన వాటన్నింటినీ చూపించాడు రాఘవరావు. గోపాలంగారు మాత్రం వాళ్ళతో వెళ్ళేవారుకాదు ..

గంగాస్నానం .. దైవదర్శనం... పురాణపఠనం.. వాటితోటే ఆయన ఎక్కువ సమయాన్ని గడిపేవారు... రెండు పూటలా ఆయనే వంట చేసేవారు .. అప్పుడప్పుడు చలపతి కూడా వంటలో ఆయనకు సాయం చేసేవాడు.

"అన్నట్టు మీ భార్య చనిపోతూ ఓ బిడ్డని ప్రసవించిందన్నారు?" ఓ రోజు వంటగదిలో కూర తరుగుతున్న గోపాలంగార్ని ప్రశ్నించాడు చలపతి ..

ఆ ప్రశ్న విన్న గోపాలంగారు ఉలిక్కిపడ్డారు. ఆ హఠాత్పరిణామానికి ఆయన వేలు తెగి రక్తం వచ్చింది .

"అయ్యో.... రక్తం!" – అంటూ జేబులోంచి రుమాలుతీసి పక్కనేవున్న నీళ్లల్లో తడిపి, క్షణంలో ఆయన వేలికి కట్టుకట్టాడు చలపతి"

"అవును!... ఈ రక్తం పంచుకుపుట్టాడే తప్ప – ఆదిక్కుమాలిన దరిద్రుడు మా ప్రేమను పంచుకు పుట్టలేదు..." అన్నారు గోపాలంగారు ఆవేశంగా... అలా అంటూంటే ఆయన ముఖ కవళికలే మారిపోయాయి. కళ్ళల్లోకి రక్తం పొంగివచ్చింది.

ఆ పక్కనే భగవద్గీత చదువుకుంటున్న రాఘవరావు పరిస్థితిని గమనించి, చలపతిని నెమ్మదిగా బయటకు తీసుకెళ్లాడు...

"మా గోపాలం దగ్గర అతని కొడుకు సంగతి మాట్లాడకూడదు తెలుసా?" – అన్నాడు...

"ఎందుకని?

"కొడుకంటే అతనికి అసహ్యం! ప్రాణంలో ప్రాణంగా ప్రేమించిన, తన భార్యను చంపి మరీ పుట్టాడని కోపం... ద్వేషం!... ఆమె కోసమే అయినవారి నందర్నీ వదులుకున్నాడు... చివరకు ఆమె కూడా దూరమయ్యేసరికి అతనికి జీవితం మీదే విరక్తి కలిగింది... అందుకే – ఆ పసిబిడ్డను ఎక్కడో అనాధాశ్రమంలో ఇచ్చేసి తాను ఇలా కాశీవచ్చి స్థిరపడ్డాడు... నాతో పరిచయమైన తొలిరోజుల్లో ఓసారి ఈ విషయాలన్నీ చెప్పాడు..." వివరించాడు రాఘవరావు.

ఆ తర్వాత మరి, గోపాలంగారిదగ్గర ఆయన కొడుకు ప్రస్తావన తీసుకురాలేదు చలపతి...

అతను తిరిగి తన ఊరు ప్రయాణమైన రోజున – తమతో భోజనం చేయమని చలపతిని ఆహ్వానించారు గోపాలంగారు... ప్రత్యేకించి పాయసం

కూడా తయారు చేశారు...

"ఈ పదిరోజులూ నువ్వుమాతో వుండి మాకు సన్నిహితుడివైపోయావ్... ఇవాళ నువ్వు వెళ్ళిపోతూంటే నాకు బెంగగా వుందయ్యా!" అన్నారు భోజనం దగ్గర.

అప్రయత్నంగా – చలపతి కళ్ళల్లో కన్నీరు నిలిచింది...

"మిమ్మల్ని వదలివెళ్లాలంటే నాకూ బాధగానే వుంది బాబుగారూ! తరచుగా వుత్తరాలు రాస్తాను... వీలైతేమీ యోగక్షేమాలు తెలియ చేయండి!" – అన్నాడు బరువుగా.

అలా గోపాలంగారి దగ్గర అప్పుడు వీడ్కోలు తీసుకుని తిరిగి వచ్చేసిన చలపతి మళ్ళీ నాలుగేళ్ళ తర్వాత ఇప్పుడు అక్కడకు బయల్దేరాడు...

గంగలో మునిగి పుణ్యం మూట కట్టుకోవాలనో – కాశీ విశ్వేశ్వరుణ్ణి సందర్శించుకుని సంతృప్తి పడాలనో కాదు!

కేవలం గోపాలంగార్ని చూద్దామనే బయల్దేరాడు!!

అందుకే వారణాశి స్టేషన్లో రైలుదిగిన చలపతి క్షణం ఆలస్యం చేయకుండా టాంగా ఎక్కి హరిశ్చంద్ర ఘాట్ చేరుకున్నాడు...

అక్కడి సత్రంలో గోపాలంగారు వుండే గదివైపు నడిచాడు...

హఠాత్తుగా వచ్చిన తనను చూసి ఆయన బోలెడంత ఆశ్చర్యపోతారనుకున్నాడు చలపతి... కానీ ఆ గదిలో గోడవారగా – చింకిచాపమీద పడుకుని వున్న గోపాలంగార్ని చూసి అతనే విభ్రాంతుడయ్యాడు.

ఆ గదినిండా దుమ్ము పేరుకునివుంది. గోడల మూలల్లో అక్కడక్కడ బూజులు వేలాడుతున్నాయి. చాలారోజులుగా ఆయన వంటకూడా చేసుకోవటం లేదు కాబోలు – వంట పాత్రలన్నీ బోర్లించి వున్నాయి.

చాపమీద పడుకుని వున్న గోపాలంగారు సన్నగా – బాధగా మూల్గుతున్నారు.

"బాబుగారూ!" – ఆయన పక్కనే కూర్చుంటూ పిలిచాడు చలపతి" అలా రెండుసార్లు పిలిచిం



రాజమండ్రి ఆంధ్ర మహిళా గానకళాసభ 54వ వార్షికోత్సవం సందర్భంగా ముఖ్య అతిథి శ్రీమతి కొత్లపల్లి రత్నావతి (లయన్ లేడీస్‌క్లబ్ ప్రెసిడెంట్) రచయిత్రి ఊటుకూరి లక్ష్మీకాంతమ్మగార్ని సన్మానం చేస్తున్న దృశ్యం

తర్వాత – ఆయన నెమ్మదిగా కళ్ళు విప్పిచూశారు... ఆ కళ్ళు నిర్జీవంగా వున్నాయి. ఆ చూపులు నిర్లిప్తంగా వున్నాయి...

"నేనండీ! చలపతిని!... గుర్తుపట్టలేదా?"

ఆ పేరు వినగానే ఆయనలో చలనం కలిగింది.

"నువ్వా బాబూ!" – అన్నారు.

"ఏమిటి" ఇలా వున్నారు... ఏమైంది బాబు గారూ?"– ఆత్రంగా అడిగాడు.

"జ్వరం నాయనా! విషజ్వరం!... పదిరోజుల్నించీ నా ప్రాణాలు తినేస్తోంది!... మంచినీళ్ళు ఇచ్చే దిక్కుకూడా లేకుండా పోయింది... సమయానికి వచ్చావ్.... నీ చేత్తో కాసిని నీళ్ళు ఇయ్యి బాబూ!"– అగాధంలోంచి వస్తున్నట్లు అస్పష్టంగా వినవస్తున్నాయి ఆయన మాటలు...

మూలనున్న మట్టి కూజాలోంచి గబగబా మంచినీళ్ళు తెచ్చి ఆయనకు అందించాడు చలపతి.

"రాఘవరావ్‌గారు లేరా?" – ఆయన నీళ్ళు తాగిం తర్వాత ఖాళీగ్లాసు అందుకుంటూ అడిగాడు.

"వ్యామోహాన్ని చంపుకోలేక భ్రష్టుపట్టిపోయాడు!

–


"అంటే... మళ్ళీ వాళ్ళ అబ్బాయి దగ్గరకు వెళ్ళిపోయాడా"?


"లేదు బాబూ!... ఇక్కడే ఎక్కడో అఘోరిస్తున్నాడు... అయినా అరవైఏళ్ళు మీదపడుతున్నాయి... ఈ వయసులో ఎవరైనా పెళ్ళిచేసుకుంటారా?"... కలికాలం నాయనా!"– నిట్టూర్చారు గోపాలంగారు.

అసలు ఏం జరిగిందో తెలుసుకోవాలన్న తపన ఎక్కువయింది చలపతికి.

"మీ దగ్గర్నించి వెళ్ళిపోయి ఎంతకాలమైందీ!" అడిగాడు.

"రెండేళ్ళు దాటిపోయిందిలే! అదెవత్తో 'నిషాటు!... పనికిమాలింది... ఎలాపడ్డాడో దాని వలలో పడ్డాడు. పట్టుమని పాతికేళ్ళు వుండవట దానికి! అయినా వీణ్ణి పెళ్ళిచేసుకుందంటే దానికి నిజంగా మొగుడు అవసరమైకాదు... వీడిదగ్గర లక్ష రూపాయలున్నాయిగా! దానికి ఆశపడి చేసుకుని వుంటుంది... అప్పట్నించీ దాంతోటే వుంటున్నాడు... ఒకటి రెండుసార్లు నాదగ్గరకు వచ్చి డబ్బుసాయం చేయబోయాడు... భ్రష్టుపట్టిపోయిన వాడి సొమ్ముకి ఆశపడతానా? మళ్ళీ



# ఇ·వేమన·పద్యాలు




కన్నెల నవలోకించిన
జన్నులపై దృష్టిబారు సహజంబిలలో
గన్నుల కింపగు దృష్టిని
దన్నెఱుగుట ముక్తికిరవు తపమగు వేమా

నాకంటికి కనిపించద్దన్నాను రావట్టం మానేశాడు – చెప్పటం ఆపి రెండు క్షణాలు కళ్ళు మూసుకున్నారు గోపాలంగారు

ఆ కాసేపూ మాట్లాడ్డంవల్ల ఆయనకు ఆయాసం ఎక్కువైంది

'నేను వెళ్ళి డాక్టర్ని తీసుకురానా? – అడిగాడు చలపతి ఆయన పరిస్థితిని గమనించి

వద్దని వారిస్తున్నట్టుగా తల అడ్డంగా తిప్పారాయన

'లాభంలేదు బాబూ! ఇక మందుల్తో ఈ ప్రాణాలు నిలబడవ్! నాకు తెలుసు!.. చావంటే నాకు భయంలేదు కానీ నా బాధల్లా ఒక్కటే!. మాలో ఎవరు ముందుపోతే వాళ్ళకి రెండోవాళ్ళు తలకొరివి

## కాశీపట్నం చూడకుబాబూ!

పెట్టాలని ఆ రాఘవుడూ నేనూ అనుకున్నామా? ఆ ఒప్పందాన్ని గాలికి ఒదిలేసి వాడిదారిన వెళ్ళిపోయాడు అయినా పరవాలేదులే! వీధినపోయే సాధువులు ఆ మాత్రం పుణ్యం కట్టుకోకపోరు ఈ అనాధ శవాన్ని ఎలాగో అలా ఆ గంగలోకి ఈడ్చి పారేస్తారు!"

ఆయన మాటలు వింటున్న చలపతికి ఆవేదన కలిగింది ..

'బాబుగారూ! మీకంటే చిన్నవాణ్ని! అయినా ఒక్క విషయం చెప్పాలని ఉంది!"

చెప్పమన్నట్టు కళ్ళతో నే సంజ్ఞ చేశారు గోపాలంగారు...

"మీ అబ్బాయిని ఎక్కడో అనాధాశ్రమంలో ఇచ్చేశారని, ఆ మధ్య రాఘవరావ్‌గారు చెప్పారు. . మీకు అభ్యంతరం లేకపోతే అతన్ని పిలిపిద్దామనీ " నెమ్మదిగా అన్నాడు చెలపతి.

ఆయన మాట్లాడలేదు దీనంగా అతని వైపు చూశారు ఎక్కడో గుండె పొరల మధ్య నిలిచిపోయిన ఒకటి రెండు కన్నీటి చుక్కలు ఆయన కళ్ళల్లోకి చేరుకున్నాయి

"ఈ ఆఖరి ఘడియల్లో ఆ నష్ట జాతకుడి ప్రస్తావన తీసుకొచ్చావా బాబూ?" నేను ప్రశాంతంగా కన్నుమూయాలని నీకు లేదా?"

చలపతి నిరుత్తరుడయ్యాడు!

* * *

ఆటో దిగిన ఇంట్లో అడుగుపెట్టిన చలపతిని చూసి ఆత్రంగా ఎదురై ప్రశ్నించింది పార్వతి –

'ఏమిటి ఒక్కరే వచ్చారు?. ఈసారికూడా మావగారు రానన్నారా?

"ఆయన ఇంక రారు పార్వతీ! నిట్టూర్చాడు చలపతి

"అంటే ఇపుడు కూడా మీరెవరో ఆయనకు చెప్పలేదన్నమాట!"

'చెప్తే – ఆఖరిక్షణాల్లో ఆయనకు సేవచేసే అదృష్టం – ఈ చేతుల్తో ఆయనకు తలకొరివిపెట్టే అవకాశం నాకు దక్కకుండా పోయేవి!" – అతని కళ్ళల్లో కన్నీరు నిలిచింది.

పార్వతి దిగ్భ్రాంతిగా చూసింది భర్తవైపు

"మావగారు. పోయారా? అయ్యో మనబాబు తాతా తాతా" అని ముద్దు ముద్దుగా అంటోంటే "నీతాతగారు కాశీలో వున్నారు బాబూ" అని చెప్పేవాళ్ళం ఇపుడు వాడికేం చెప్పాలి? – అనుకుంది అస్పష్టంగా

ఆ రాత్రే – అనాధాశ్రమాన్ని నిర్వహించే సాంబమూర్తిగారికి ఉత్తరం రాశాడు చలపతి –

" .. మీ అనాధాశ్రమంలోంచి బయట ప్రపంచంలోకి అడుగుపెడుతున్నప్పుడు – మా నాన్నగారు బ్రతికే వున్నారనీ, ఆయన్ని మీరు ఓసారి కాశీలో చూశాననీ కూడా చెప్పారు! మీ సలహా-మేరకు అప్పుడే నేను కాశీ వెళ్లాను ఆయన్ని కలుసుకున్నాను కానీ ఆయనకు 'కొడుకు' పట్ల ఎంతటి ద్వేషభావం వున్నదీ తెలుసుకున్నాక – నేనే ఆయన కొడుకునన్న నిజం చెప్పలేక తిరిగి వచ్చేశాను

". మళ్ళీ నాలుగేళ్ళ తర్వాత, నాకు పెళ్ళయి, ఓ బాబుకూడా పుట్టింతర్వాత, 'మనమడికోసమైనా మమతను పెంచుకుని రాకపోతారా?' అనే నమ్మకంతో ఈ మధ్య మరోసారి కాశీవెళ్లాను మరణశయ్య మీద చివరి క్షణాల్లో వున్నా – ఆయనలో కన్నకొడుకుపై ద్వేషం కరిగిపోలేదు!" ఆయన్ని ఇంటికి తెచ్చుకునే అవకాశం నాకు లేదు! అదృష్టమో, దురదృష్టమో ఆయన నాచేతుల్లో పోయారు అంతే!!" □